విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



5-18 సంవత్సరాల లోపు పిల్లలందరూ బడిలోనే వుండాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: బడి బయట వుండకూడదని, అందరూ బడిలో వుండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం. హరినారాయణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మన బడి, నాడు నేడు, జగనన్న విద్యా కానుక, ఐఎఫ్‌పి డిజిటల్ బోర్డ్స్, తదితర అంశాలపై డిఇ ఒ, ఎం.డి.ఒలు, ఎంఇఒలు, మునిసిపల్ కమిషనర్లు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో శంకరన్ హాల్ లో వీడియో కాన్ఫరెన్స్ కలెక్టర్ సోమవారం నిర్వహించారు. పది , ఇంటర్ ఉత్తీర్ణులైన తరువాత చదువులకు వెళ్లేలా హెడ్ మాస్టర్ లు,ప్రిన్సిపల్స్ ఫాలో అప్ చేయాలన్నారు.10 తప్పిన వారు మరలా 10 లో, ఇంటర్ తప్పినవారికి ఇంటర్లో అడ్మిషన్ ఇవ్వాలన్నారు. ఈ ప్రక్రియ ఈ నెల 7 వ తేదీ లోగా పూర్తి చెయ్యాలన్నారు. క్షేత్ర స్థాయి లో డ్రాప్ ఔట్స్ వుండకూ డద న్నారు. డ్రాప్ ఔట్ అయిన వారిని పాటశాలల్లో రీ అడ్మిట్ చేయాలని కోరారు. బడి బయట ఉన్న వారి సర్వే ఈ నెల 10 వ తేదీ లోగా పూర్తి చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో వెల్ఫేర్ అసిస్టెంట్స్, వాలంటీర్స్ బాధ్యత వహించాలన్నారు. ప్రభుత్వప్రైవేట్ పాశాల లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్య తో పాటు, జగనన్న గోరుముద్ద పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, డిక్షనరీ ,బాగ్, షూస్, యూనిఫాం, 2వేల విలువ కలిగిన కిట్ ఉచితంగా ఇస్తున్న దని,ఇంకా అందని పిల్లలకు ఆ కిట్లుత్వరగా పిల్లలకు అందించాలని సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వం ఇచ్చే బాగ్ , షూస్,పుస్తకాలు , యూనిఫాం ధరించి స్కూల్ కు వచ్చే విధంగా గా చూడాలన్నారు. నాడు నేడు లో మరుగు దొడ్లు, కిచెన్ షేడ్స్, మరమ్మతులు , తాగు నీటి వనరులు ఈ నెల 15 వ తేదీ లోగా పూర్తి చేయాలన్నారు. డిజిటల్ తరగతి గదులకు ఐఎఫ్‌పి ప్యానెల్స్ ఏర్పాటు కోసం అవసరమైన ఇంటర్ నెట్,కేబుల్,తదితర మౌలిక సదుపాయాలు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. నాడు నేడు పనులలో అలసత్వం వహించ వద్దన్నారు. ఈ సమావేశంలో డిఇవో గంగా భవాని, సమగ్ర శిక్ష అదనపు కోఆర్డినేటర్ ఉషారాణి, ఎస్ఇ అశోక్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీ వ్యాపారి దుర్మరణం

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలం లోని హెరిటేజ్ పాల ఫ్యాక్టరీ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొ ని కందుకూరు పట్టణానికి చెందిన వ్యాపారి బోనాల వాసు దుర్మరణం పాలైన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. వ్యాపార లావాదేవీలపై వలేటివారిపాలెం వెళ్లి తిరుగు ప్రయాణంలో కందుకూరుకు వస్తున్న వాసు ను గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో మృతి చెందారు. పోలీసు లు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలంలోని శిరిడిసాయి బాబా మంది రాలలో సోమ వారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా పాతబిట్ర గుంటలోని బాబా మంది రంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలలో చివర రోజు సోమవారం మందిర కమిటీ ఆధ్వర్యంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన బండ లాగుడుఎడ్ల పందేలను రాజ్యసభ సభ్యుడు బీదామస్తాన్ రావు జెండా ఊపి ప్రారంభించారు. గత28 సంవత్స రాలుగా బాబా మంది రంలో ఉత్సవాలను క్రమం తప్ప కుండా నిర్వ హిస్తున్న నిర్వాహకులు కుట్టుబోయిన బ్రహ్మానందాన్ని అభినందించారు. గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులు బిఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున ప్రకటిం చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రా మిక వేత్త దూడల సుధాకర్, కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాస కిరణ్, మాజీ ఏఎంసీ చైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం సర్పంచ్ శ్రీరామ్ గోపాల్ సురేందర్ రెడ్డి మాల్యాద్రి కట్టేపల్లిభవాని పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు లోని సాయి బాబా మందిరం లో సోమ వారం గురు పౌర్ణమి సందర్భంగా సాయి బాబాకు ప్రత్యేక పూజలు, భజనలు, అన్నదాన కార్య క్రమాలను అత్యం త వైభవంగా నిర్వహించారు. సాయి బాబా పాలకవర్గ చెర్మన్ బత్తిన రమణారెడ్డి ప్రత్యక్ష పర్య వేక్షణ లో తంజావూరు రాజా ఆధ్వర్యాన, అన్నదాన కార్యక్ర మం నిర్వహించిన దగరా పాం డు రంగా రెడ్డి, కమిటీ సభ్యులు యువత పాల్గొని గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

సైదాదుపల్లిలో జగనన్న సురక్ష

విశాలాంధ్ర- రాపూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిరాష్ట్రంలో అర్హు లైన నిరుపేదలు సంక్షేమ పథ కాలకు దూరం కా గూడ దనే ఉద్దే శంతో పేద ప్రజల కోసం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన మరో కొత్త పథకం జగనన్న సురక్ష పథకం ద్వారా మొదటి రోజు రాపూరు -2(సైదా దుపల్లి), కంబాలపల్లి సచివాలయంలో అర్హులైన వా రికి జిల్లా పరిషత్ సి.ఈ. ఓ. చిరంజీవి రాపూరు మండల వైసిపి నాయకులు నల్లవడ్ల వేంకట రమణారెడ్డి, మండలం జె. సి.యస్. ఇంచార్జి డిఎల్ నారా యణరెడ్డి, తహసీల్దార్ సుభాషిణి జగన్నన్న సురక్ష ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్య క్రమంలో రాపూరు మేజర్ పం చాయతీ సర్పంచ్ భూపతి జయమ్మ, యంపీపీ కుమ్మరి గుం ట ప్రసన్న, వైకాపా నాయకులు బత్తిన పట్టాభి రా మిరెడ్డి, సింహ శంకర్ రెడ్డి, బొ మ్మిరెడ్డి వెంకట రమణారెడ్డి,సం జీవరెడ్డి, రమణారెడ్డి, ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు బొల్లినేని జన్మదిన వేడుకులు



విశాలాంధ్ర - నెల్లూరు: మండల కేంద్రమైన కలిగిరి లో మంగళ వారం ఉదయ గిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు జన్మదిన వేడుకులు కలిగిరి క్యాంపు కార్యాలయం లో కేక్ కటింగ్ చేసి వేడుకలు నిర్వహిస్తామని మండల టీడీపీ అధ్యక్షులు బిజ్జం క్రిష్టా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలపాలని కోరారు.

పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం పనిచేస్తున్న పంచాయతీల లోని పారిశుధ్య కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కే. నాగరాజు డిమాండ్ చేశారు. స్పందన కార్యక్రమంలో భాగంగా సోమవారం కార్మికులతో కలసి కావలి ఆర్డీవో కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 15 నెలల నుండి పంచాయతీ లలో సిబ్బందికి ప్రభుత్వం జీతాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుధ్య కార్మికులకు కనీస ఉద్యోగ భద్రత లేదని వాపోయారు. కొన్ని పంచాయతీ లలో 10 నెలల నుండి జీతాలు చెల్లించ లేదన్నారు. పంచాయతీల నిధులు దారి మళ్లిం చడంతో కార్మికులు జీతాలు లేక ఆకలి తో అలమటి స్తున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం వీరికి జీతాలు చెల్లించాలని, కనీస వేతనం అమలు అయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచా యతీ లోని పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

అర్జీదారులకు భోజన ఏర్పాట్లు అభినందనీయం

విశాలాంధ్ర - కావలి : ప్రతీ సోమవారం స్పందన కార్యక్రమానికి వచ్చు అర్జీదారులకు భోజనం ఏర్పాటు చేయడం అభినంద నీయ మని రెడ్డి జన సంక్షేమ సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్ర మంకు వచ్చిన అర్జీదారులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మజ్జిగ, భోజన పొట్లాలు, మంచినీటి సీసాలు పంపిణి చేసారు. స్థానిక లేక్ వ్యూ హెూటల్ యజమాని కున్నం వెంకట కృష్ణారెడ్డి ఆర్థిక సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్ర మంలో రెడ్డిజన సంక్షేమ సంఘ నాయకులు కూర పాటి వెంకట కృష్ణారెడ్డి, బుర్లా రఘు కుమార్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ కొనసాగింపున కు తమవంతు సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చేయూతనివ్వండి

విశాలాంధ్ర - కావలి : డివిజన్ లోని దళితులు, గిరిజనులు వివాహం చేసుకోవడానికి, ఇతర కార్యక్రమాలు చేసుకోవడానికి అవసరమైన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చేయూతనివ్వాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు మల్లి పేర్కొన్నారు. సోమవారం ఈ మేరకుఆర్డీవో ను కలసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్ లోని దళితులు, గిరిజనులు కమ్యూనిటీ హాల్ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పుడున్న కళ్యాణ మండపాల్లో లక్షల రూపాయలు బాడుగ కట్టలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావలి డివిజన్లో ఒక్కటి కూడా అంబేద్కర్ భవనం గాని, కమ్యూనిటీ హాల్ గాని లేదని, ఉద్దేశపూర్వకంగానే లేకుండా చేశారని తెలియజేశారు. బోగోలు మండలంలోని చెంచు లక్ష్మీపురం దగ్గర సర్వే నెంబర్ 461/1 బి లో గ్రామకంఠం స్థలం ఉన్నదని, ఆ స్థలంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, పేదలకు అన్నదానం చేయడానికి అన్నదాన సత్రం నిర్మాణానికి స్థలం కేటాయిస్తే మా సొంత నిధులతో నిర్మించుకోగలమని ఆయన తెలియజేశారు. దళిత, గిరిజన విషయాలకు వచ్చేసరికి స్థానిక శాసనసభ్యులుగాని, ఇతర ఏ నాయకుడు కూడా మాకు సహాయం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జయరాజ్, యోహాను, మాల్యాద్రి పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రను చాలెంజ్ గా తీసుకోవాలి: మాలేపాటి

విశాలాంధ్ర - కావలి: యువగళం పాద యాత్రను చాలెంజ్ గా తీసుకోవాలని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు నేతలకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం దగదర్తి మండల టిడిపి కార్యాలయం నందు సుబ్బానాయుడు ఆధ్వర్యంలో దగదర్తి మండల నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సమా వేశంలో సుబ్బానాయుడు మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన కావలి నియోజక వర్గం లోకి ప్రవేశిస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కార్యక్రమాన్ని మనమందరం చాలెంజ్ గా తీసుకోవాలని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పాదయాత్రలో దగదర్తి మండలం నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. 50 నియోజకవర్గాలు పూర్తిచేసుకుని మన కావలి నియోజకవర్గానికి వస్తున్న లోకేష్ బాబుకి ప్రజలు నీరాజనాలు పలికే విధంగా, మన దగదర్తి మండలంలోని 20 పంచాయతీల నుండి తరచుగా నాయకులు, కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొనాలని పార్టీ శ్రేణులను సూచించారు.

'మహాశక్తితో లోకేష్' కార్యక్రమానికి తరలిన మహిళలు

విశాలాంధ్ర - కావలి : "మహాశక్తితో లోకేష్" పేరిట ప్రత్యేక సమావేశం నెల్లూరు అనిల్ గార్డెన్స్ లో నిర్వహిస్తున్న సందర్భంగా కావలి నియోజకవర్గం నుండి టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో మహిళలు వివిధ వాహనాల్లో బయలుదేరారు. ఈ సందర్భంగా సుబ్బ నాయుడు పార్టీ జెండాను ఊపి మహిళలను పంపారు. సమాజంలో అన్నింటా సగమై ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్న మహిళ లు దైనందిన జీవనంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు యువగళం పాదయాత్ర నిర్వహిస్తున్న యువనేత నారా లోకేష్ మహిళలతో సమావేశం ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమని ఈ సందర్భంగా మాలేపాటి పేర్కొన్నారు.

కూరగాయల ధరలను అదుపు చేయాలి

విశాలాంధ్ర - కావలి : పేదలకు, సామాన్యులకు అందుబాటులో లేకుండా పోతున్న కూరగాయల ధరలను అదుపు చేయాలని కావలి సీపీఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక రైతు బజార్ ను సిపిఎం నాయకులు సందర్శించి అక్కడున్న ఎస్టేట్ అధికారి బి. స్వరూప ని కలిసి కూరగాయల ధరలు పెరు గుదలకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెంచలయ్య మాట్లాడుతూ కూరగాయలు ధరలు వారం రోజుల నుండి ఆకాశమంటుతున్నాయని, టమోటా రూ.96, పచ్చిమిర్చి రూ.100, ఇలా అన్ని రకాల కూరగాయల రేట్లు పెరిగి ఉన్నాయని, ఈ ధరలతో ప్రజలు కొని తినలేని పరిస్థితి ఉన్నదన్నారు. ధరలు అదుపు చేయడంలో ప్రభుత్వ అధికారులు విఫలమవుతున్నా రన్నారు. శనివారం ఒక్కరోజు మాత్రం టమోటాలు సబ్సిడీ రేటు రూ.50 కు కొంత మందికి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకోవడం చాలా అన్యాయ మన్నారు. ఇప్పటికే అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, ఈ పరిస్థితుల్లో కూరగాయలు ధరలు పెరిగి నందున ఇంకా ప్రజలు ఇబ్బంది పడవలసి వస్తుందన్నారు. ప్రజలు ఇబ్బందులు ప్రభు త్వానికి, అధికారులకు పట్టటం లేదన్నారు. ఇలా ప్రజలపై భారాల మీద భారాలు మోపు తుంటే ప్రభుత్వాలు తగిన మూల్యం చెల్లించు కోవలసి వస్తుందని, పెరిగిన కూర గాయల ధరలను వెంటనే అదుపు చేయాలని, పెరిగిన కూరగాయలను ప్రభుత్వం సబ్సిడీ రేటుకు ఇచ్చి ఆదుకోవాలన్నారు.

6 న కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ 6 న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయ ప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా పిలుపు నిచ్చా రు. సోమవారం ఆయన మాట్లాడు తూ ప్రభుత్వంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉ న్న పోస్టులను భర్తీ చేయాలని డిమాం డ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 6వ తేదీన కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కు ఏఐవైఎఫ్ పిలు పు నిచ్చిందని, నెల్లూరులో జరిగే ధర్నా కార్య క్రమంలో రాజకీయాలకు అతీతంగా నిరు ద్యోగ యువత పాల్గొని ప్రభుత్వానికి తమ నిరసనను తెలపాలని కోరారు. సంతపేట ఆఫీసులో విలేకరుల సమావేశంలో ఈ ధర్నాకు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ షేక్ మున్నా మాట్లాడుతూ ఆర్.బి.కె కేంద్రాల్లో ఖాళీగా ఉన్న అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్ పోస్టులు(ఎహెచ్ఎస్) భర్తీ చేయాలని. గ్రూప్ 1,2, పోస్టులు భర్తీ చేయాలని.మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా50 వేల ఉపాధ్యాపోస్టులు భర్తీకి చర్యలు తీసుకుని ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని, ఎస్సై, కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షల్లో అర్హత పొందిన అభ్యర్థులకు ఫిజికల్ ఈవెంట్స్ నిర్వ హిం చాలని, పోటీ పరీక్షలకు సిద్ధమవు తున్న అభ్యరులకు ఉచిత శిక్షణ, మెటీరియల్ అందించాలనీ,ఉద్యోగాలు ఇవ్వలేని పక్షంలో ప్రతి నిరుద్యోగి కి నిరుద్యోగ భృతి నెలకు 10వేలు ఇవ్వాలి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వాహనాల మధు, బాదుల్లా అల్తాఫ్ గౌస్ కాజా పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో నీటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాలోని జగనన్న కాలనీల్లో నీటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని, నిర్దేశించిన లక్ష్యం మేరకు క్షేత్రస్థాయిలో పనులు చేయాలని కలెక్టర్ యం హరినారాయణన్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ నుండి ఎంపిడిఓలు, హౌసింగ్ డిఇలు,ఎఇలు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ల తో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న గృహ నిర్మాణాలకు సంబంధించి నీటి ఇబ్బందులు ఉన్న లేఅవుట్లను గుర్తించి బోర్లు, మోటార్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుదీకరణకు సంబంధించిన పనులను వేగంగా పూర్తి చేయా లన్నారు. స్టేజ్ కన్వర్షన్, రుణాల మంజూరు, సిమెంట్ లభ్యత ఉండేలా చూడటం, సొంతంగా ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులతో మాట్లాడుతూ త్వరితగతిన పూర్తయ్యేం దుకు సూచనలు చేయడం వంటి విషయాలపై ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పొదుపు సంఘాల్లో లేని మహిళలను గుర్తిం చి, వారిని గ్రూపులుగా ఏర్పాటుచేసి రుణాలు మంజూరు చేయా లని, గ్రూపు సభ్యులు తక్కువగా ఉన్న గ్రూపులో కూడా కొత్తవారిని చేర్పించి త్వరగా రూ. 35 వేలు అదనపు రుణాలు అందించాలని మెప్మా, డి ఆర్ డి ఏ పీడీలను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మ నాథ్ మాట్లాడుతూ గృహ నిర్మాణాలలో దశలవారీగా పురోగతి వచ్చేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సొంత స్థలాల్లో ఇల్లు మంజూరైన లబ్ధిదా రుల్లో ఇంకా నిర్మాణాలు మొదలుపెట్టని వారందరూ ఇంటి నిర్మాణా లు మొదలు పెట్టేలా చర్యలు చేపట్టాలన్నారు. లేఅవుట్లలో ఎక్స్పెండిచర్ బాగా పెంచాలని సూచించారు.ఈ సమావేశం లో కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, గృహ నిర్మాణ ఇంచార్జి పిడి నాగరాజు, డిఆర్డిఏ పిడి సాంబశివరెడ్డి, మెప్మా, డ్వామ పిడిలు రవీంద్ర, వెంకట్రావు, జడ్పీ సీఈవో చిరంజీవి పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

విశాలాంధ్ర- వరికుంటపాడు: మండలం లోని తూర్పు రొంపి దొడ్ల గ్రామానికి చెందిన పత్రి గురుబ్రహ్మం తండ్రి చిన్న గురవయ్య (71) అనారోగ్య కారణాలవల్ల రొంపి దొడ్ల గ్రామ పొలాలలో పురుగుల మందు తాగాడు. మెరుగైన వైద్యం కోసం పామూరు లోని ప్రజా వైద్యశాలకు తరలించి చికిత్స అందిం చారు. చికిత్స పొందుతూ సోమ వారం ఉదయం 8.20 గంటల సమయాన మరణించినట్లు వైద్యుల ధృవీక రించారు. ఈ విషయమై పత్రి సుబ్బారావు అనే వ్యక్తి వరి కుంట పాడు సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ శ్రీనివాస్ కు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సమాచారం తెలుసు కున్న సబ్ ఇన్‌స్పెక్టర్ పురుగుమందు తాగి చని పోవడానికి గల కారణాలను విచారి స్తున్నా మని తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

దళితులపై దాడులను అరికట్టాలి

విశాలాంధ్ర - కావలి : దళితులు, గిరిజనులు, మైనారిటీలు, జర్నలిస్టు లు, మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలను అరికట్టాలని సిపిఐ డిహెచ్ పిఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. సిపిఐ డిహెచ్ పిఎస్ నాయకుల తో కలసి ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు సోమవారం కావలి ఆర్డీవో శీనా నాయక్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దర్గాబాబు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావస్తున్నా భారత రాజ్యాంగంలోని చట్టాలు అమలుపరచడంలో పాలక పార్టీలు పూర్తిగా వైఫల్యం చెందాయని, దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, జర్నలిస్టులు, పిల్లలు, మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలే నిదర్శనంగా చెప్పవచ్చన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల కాలంలో విచ్చల విడిగా దారుణాలు జరుగుతున్నా, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గాని, పోలీసు యంత్రాంగం గాని పట్టించుకపోవటం వల్ల ఇలాంటి సంఘటనలు హెచ్చు మీరుతున్నయన్నారు. బాపట్ల జిల్లాలో 14 ఏళ్ళు అమర్నాథ్ మా అక్కను వేధించకండి అన్నందుకు పెట్రోల్ పోసి సజీవ దహనానికి పాల్పడ్డారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అట్రాసిటీ కేసులపై సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేయకపోవటం దురదృష్టకరం అన్నారు. కులంతార వివాహాలు చేసుకున్న వారిపై పరువు హత్యల పేరుతో దాడులకు పాల్పడుతున్నారన్నారు. అధికార పార్టీ రాజకీయ నాయకుల ఒత్తిళ్లు లొంగిపోయి దళితులకు సంబంధించిన కేసులన్నీ నిర్వీర్యం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో స్వేచ్ఛను హరిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు అమలు చేస్తున్న 27 రకాల సంక్షేమ పథకాలను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత నిలిపివేయటం జరిగిందన్నారు. రాష్ట్రంలో దాడులు, అరాచాకాలు అరికట్టే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ డిహెచ్ పిఎస్ నాయకులు శ్రీనయ్య, మదవరపు మహేష్, రమేష్ కుమార్ పాల్గొన్నారు.

గిరిజనులకు అన్నదానం

విశాలాంధ్ర - కావలి : పట్టణ పరిసర ప్రాంతమైన బుడంగుంట గిరిజన కాలనీ లోని పేదలకు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యం లో సోమవారం అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. స్థానిక పుల్లా రెడ్డి నగర్ కు చెందిన కోడూరు లక్ష్మీరెడ్డి - సుభాషిని దంపతుల కుమారుడు, కోడలు కోడూరు నరేష్ కుమార్ రెడ్డి - మాధురి దంపతుల పెళ్లిరోజు సంద ర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర, దాతలు కోడూరు లక్ష్మీరెడ్డి - సుభాషిని దంపతులు పాల్గొని పేదలకు భోజనం వడ్డించారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

-ఏబీవీపీ ఆధ్వర్యంలో 5న రాష్ట్ర వ్యాప్త బంద్

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, ఏబీవీపీ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్ నిర్వహించనున్నట్లు, ఏబీవీపీ నాయకులు సోమవారం తెలిపారు. స్థానిక ఏబీవీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర కార్యదర్శి యశ్వంత్ మాట్లాడారు. కార్పొరేట్, ప్రవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, పాఠశాలల్లో ఇచ్చే బుక్స్ ని కొనుగోలు చేయాలని హుకుం చేస్తున్నారని అన్నారు. అనుమతులు లేని పాఠశాలలను పలుచోట్ల నిర్వహిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలో వసతులు కల్పించాలని, నాడు నేడు పనులు త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నామన్నారు. డీఎస్సీ ద్వారా ఖాళీగా ఉన్న 30 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో త్వరగా ఆ,పుస్తకాలు ,దుస్తులను అందించాలని అన్నారు. ఫీజుల నియంత్రణ కోసం జిల్లా స్థాయిలో కలెక్టర్, విద్యాశాఖ అధికారులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు భాగస్వామ్యంతో కమిటీలు వేయాలని అన్నారు. విద్యార్థులకు కావాల్సిన టెక్ట్స్ బుక్ లను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని, ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులపై చర్యలు తీసుకోవాలని, తదితర డిమాండ్ల సాధనకు రాష్ట్ర వ్యాప్తంగా బంద్ నిర్వహించనున్నామని తెలిపారు. ఏబీవీపీ రాష్ట్ర కమిటీ బంద్ కు పిలుపునిచ్చిందని అందులో భాగంగా ప్రతి ఒక్క పాఠశాల వారు సహకరించి బందులో పాల్గొనవలసిందిగా కోరుతున్నామన్నారు. అనంతరం బంద్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందు, నెల్లూరు నగర సహాయ కార్యదర్శి నరసింహ, సుమన్ ,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టి వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించాలి

విశాలాంధ్ర - కావలి: దేశంలో కుష్టి వ్యాధి రహిత సమాజ ని ర్మాణం కో సం ప్రభు త్వాలు నిరం తరం కృషి చేయాలని స్వచ్ఛంద సేవా సంస్థల గౌరవ సలహాదారు ఎం. మాలకొండారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ముసునూరు గ్రామం లోని ఎస్సి కాలనీ లో ఆశ కార్యకర్త నాగమణి ఆధ్వర్యంలో ఇంటి ఇంటి సర్వే నిర్వహిస్తూ స్పర్శ లేని మచ్చలు, ఇతర మచ్చల పై వివరాలు సేకరిస్తున్న సందర్భంగా జరిగిన కుష్టి వ్యాధి నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. మాలకొండా రెడ్డి మాట్లాడుతూ శరీరం పై వచ్చే మచ్చల పైన ముఖ్యం గా స్పర్శ లేని మచ్చలపై ప్రతి వారు అవగా హన పెంచుకొని ప్రభుత్వ వైద్యు లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమం లో స్థానిక గిరిజనులు పాల్గొన్నారు.

ఎస్వియు ఒప్పంద అధ్యాపకుల సమావేశంలో ఎమ్మెల్సీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తిరుపతి శ్రీవెంకటేశ్వర విశ్వద్యాలయ అధ్యాపక బృందం ఆధ్వర్యంలో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆత్మీయ అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యాపక సిబ్బంది ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి ఉపాధ్యాయులు, అధ్యాపకులకు చేస్తున్న సేవలను కొనియాడారు. విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న అకాడమిక్ కన్సల్టెంట్స్ కు.అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్ట్ గా డిజిగ్నేషన్ మార్పు చేయాలని కోరారు. వారికి మినిమంటైం స్కేల్ వర్తింపజేసెలా ప్రభుత్వం తో మాట్లాడాలని విజ్ఞప్తిచేశారు. అనంతరం పలువురు అధ్యాపకులు, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కితమ సమస్యలను తెలిపారు. ప్రభుత్వంతో మాట్లాడి ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూతాను చదువు కున్న యూనివర్సిటీలో తనకు అభినందన సభ జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. యూనివర్సిటీలో తాను చదువుకున్న రోజులు, స్నేహితులతో గడిపి న సందర్భాలు గుర్తుకొచ్చాయన్నారు. అక డ మిక్ కన్సల్టెంట్సు అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్టుగా డిసిగ్నేషన్ మార్పు చేసే విధంగా ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి సమస్యకు పరిష్కారం లభించేలా కృషి చేస్తా అన్నారు. రాబో యే రోజుల్లో విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అనంతరం విశ్వవిద్యాలయం సిబ్బంది ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డిని సన్మానించారు.

అందరూ మెచ్చేలా కాకర్ల ట్రస్ట్ సేవలు

విశాలాంధ్ర- నెల్లూరు: కొండాపురం మండలం లోని గానుగపెంట రామాలయం వద్దకు వచ్చి అనారోగ్య సమస్యలు ఉన్న నియోజకవర్గం ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.44వ రోజు "సంజీవని ఆరోగ్య రథం"ఉదయగిరి నియోజకవర్గం కొండాపురం మండలం గ్రామస్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటుగా ఉచితంగా మందులు పంపిణీతో కూడిన వైద్య సేవలందించారు. 155 మంది గ్రామస్థులు డాక్టరును వివిధ ఆరోగ్య సమస్యలతో సంప్రదించారు. 121 మంది కంటి చూపు సమస్యలకు చికిత్స తీసుకున్నారు. వీరందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురికి కాకర్ల ట్రస్ట్ ఆర్థిక సహాయం ,వద్దకు వచ్చి అనారోగ్య సమస్యలు ఉన్న గ్రామస్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటుగా ఉచితంగా మందులు పంపిణీతో కూడిన వైద్య సేవలందించారు. 140 మంది గ్రామస్థులు డాక్టరును వివిధ ఆరోగ్య సమస్యలతో సంప్రదించారు. 111 మంది కంటి చూపు సమస్యలకు చికిత్స తీసుకున్నారు. వీరందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనారోగ్య సమస్యతో బాధపడుతున్న గ్రామంలో వృద్ధాప్యంలో ఆర్థిక సమస్యతో బాధపడుతున్న యర్ల.మాలకొండయ్య, రమణమ్మ దంపతులకు ఆర్థిక సహాయంగా 10వేల రూపాయలను, అనారోగ్య సమస్యతో బాధపడుతున్న తాటిపర్తి వెంగమ్మకు 10 వేల రూపాయలను, తాడిపర్తి ప్రభాకర్ కు 5వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకుడు గన్నమనేని రామానాయుడుని పరామర్శించి,ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాకర్ల సురేష్ వెంట కిలారి. సరేంద్ర, బెడదం మల్లికార్జున, పరచూరు అంజయ్య,గంటిశెట్టి హర్షవర్ధన్, కిలారి ప్రభాకర్, ఘట్టమనేని వెంకటేశ్వర్లు, ఘట్టమనేని సత్యనారాయణ, తాటిపర్తి సుదర్శన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

5న పాఠశాలల బంద్

విశాలాంధ్ర - కావలి : ఈ నెల 5న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ కు ఏబీవీపీ పిలుపునిచ్చిందని ఏబీవీపీ నెల్లూరు జిల్లా కన్వీనర్ మల్లవరపు అశోక్ రెడ్డి తెలిపారు. సోమవారం కావలి జర్నలిస్ట్ క్లబ్ లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ కావలి నగర శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నెల్లూరు జిల్లా కన్వీనర్ మల్లవరపు అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ కు కొమ్ముకాస్తుందని, ఎన్నికల ఫండ్ కోసం కార్పొరేట్ ఆగడాలకు అడ్డుకట్ట వేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళున్న కబోదిల్లాగా వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. ప్రభుత్వం ప్రగల్భాలు పలకడం తప్ప ఈ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, ఈ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల వ్యవస్థను నిర్వీర్యం చేసిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, టీచర్ల నియామకం జరపాలని, అధిక ఫీజులు వసూలు చేస్తూ దోపిడీ చేస్తున్నటువంటి కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలకు వ్యతిరేకంగా ఏబీవీపీ జులై 5వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలకు బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని, ప్రతి ఒక్క పాఠశాల యాజమాన్యాలు, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కూడా బంద్ కి సహకరించి మద్దతు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కావలి భాగ్ కన్వీనర్ శెట్టిపల్లి త్రినాథ్, నగర సహాయ కార్యదర్శి హరీష్, మను వర్ధన్, వినయ్ కుమార్ విద్యార్థి నాయకులు సతీష్, వేణు పాల్గొన్నారు.

అనాథ పిల్లల మధ్య డాక్టర్ సి ఎస్ శ్రీనివాస్ రాజు పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జనహిత వాత్సల్య అనాథ శరణాలయంలో ఇంతింతై వటుడింతై అన్నట్లు ఎంత ఎదిగినా అంతగా ఒదిగి తల్లి తండ్రి లేని అనాథ పిల్లల మధ్య నిరాడంబరంగా ప్రఖ్యాత గుండె వైద్య నిపుణులు డాక్టర్ సి ఎస్ శ్రీనివాస్ రాజు పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సి.ఎస్ శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ పిల్లలందరూ మంచి వ్యక్తిత్వం పెంపొం దించుకుని విద్యను అభ్యసించి ప్రయోజకులై తోటి వారికి సహాయ పడాలన్నారు. హంగు ఆర్భాటాలకు దూరంగా ఉండటమే తనకు ఇష్టమని, ఈరోజు కూడా పుట్టినరోజు అని తెలిసి కూడా నాకెందుకులే అనుకోకుండా వేరే జిల్లా నుండి అర్ధరాత్రి గుండె సంబంధిత సమస్యతో అత్యవసరంగా వచ్చిన కేసుకు ప్రొసీజర్స్ చేసి ప్రాణాలను కాపాడానని ఈ విధమైన సేవ సంతృప్తి నిస్తుందన్నారు. అత్యధికంగా 43 వేల ప్రొసీజర్లు, ఆపరేషన్లు వైద్య సేవలు అందించి ప్రజల ప్రాణాలు కాపాడి దేవుడుగా మారాడని, పేద ప్రజల ఆర్థిక పరిస్థితులు గుర్తు పెట్టుకుని వీలైనంతలో సర్జరీలు దాకా పోకుండా కాపాడుతూ వస్తున్నారని వీరి సేవలు అభినం దనీయమని ఏపీజిఇఫ్ జిల్లా చైర్మన్ చేజర్ల సుధాకర్ రావు కొనియాడారు. గత పది సంవత్సరాలుగా పిల్లల అనాథ శరణాలయంలో పుట్టిన రోజు వేడుకలు జరుపు కోవడంతో పాటు అనేక సార్లు ఆశ్రమాన్ని సందర్శించి పిల్లల విద్యాభివృద్ధికి విద్యార్థుల్లో ఇన్స్పిరేషన్ కోసం వ్యక్తిత్వ వికాస శిక్షణ నిర్వహించడంతో పాటు పిల్లల విద్యాభివృద్ధికి రూ.50 వేలు తన పుట్టిన రోజు అందజేస్తూ, విద్యార్థులకు పారామెడికల్ ఇతర కోర్సులు చేసేందుకు దోహదపడుతున్నారని, గొప్ప వ్యక్తిత్వం కలిగిన డాక్టర్ శ్రీనివాస్ రాజు అందరికీ ఆదర్శనీయమని వాత్సల్య ఆర్గనైజింగ్ సెక్రటరీ కెవి సాంబ శివ రావు కొనియాడారు. మద్రాస్ లో ప్రముఖ హాస్పిటల్‌లో సర్జరీ చేయాలని సూచించిన తమ కుటుంబ సభ్యురాలను సాధారణ వైద్యంతో డాక్టర్ సి ఎస్ రాజు కాపాడారని, మానవసేవయే మాధవసేవ టీం నిర్వాహకులు ఎ. పరిమళ అన్నారు. అనంతరం డాక్టర్ సి ఎస్ శ్రీనివాస్ రాజు కార్డియాలజిస్ట్ ని ఘనంగా సత్కరిం చారు. ఈకార్యక్రమంలో సేవా టీం నిర్వాహకులు ఆర్. విశ్వనాథం కోలా రవి, ఆర్. ఇందిర, జి.వి. పుల్లారెడ్డి, ముత్యాల.శ్రీనివాసులు, విజయమ్మ, శైలజా రెడ్డి, వాత్సల్య హైస్కూల్ హెడ్ మాస్టర్ మధుసూదన్ రెడ్డి, సిబ్బంది మల్లికార్జున, గిరి పాల్గొన్నారు.

ఎస్‌పీ ఆధ్వర్యంలో స్పందన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'స్పందన' ఎస్‌పీ తిరుమలేశ్వర్‌రెడ్డి నిర్వహించి 99 ఫిర్యాదులు స్వీకరించారు. సుదూర ప్రాంతాల ఫిర్యాదు దారులు అందరికీ భోజనాలు, మజ్జిగ అందించారు. యువతీ యువకులకు ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నగదు వసూలు చేసి మోసం చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, లోతైన దర్యాప్తు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. వృద్ధాప్యంలోని తల్లి దండ్రులను ఆస్థి కోసం వేధింపులకు గురిచేస్తున్నా, జీవనోపాధికి కూడా ఇబ్బందిగా ఉన్నా, మానవతా దృక్పథంతో పరిష్కరించి తక్షణం ఉపశమనం కలిగించాలని సూచించారు. నమోదైన రోడ్డు ప్రమాదాల కేసులలో సాంకేతికత ఆధారంగా అన్ని కోణాలలో దర్యాప్తు చేసి గాయపడిన లేదా మరణించిన బాధిత కుటుంబాలకు న్యాయం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు ఆస్థి వాటాలు, భూ హక్కుల కోసం మనస్పర్ధలతో పట్టణ, గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సున్నిత అంశాలలో న్యాయపరమైన సలహాలు పొంది

సత్వర చర్యలు తీసుకోవా లని ఆదేశాలు జారీ చేశారు. రిజిస్టర్ చేసిన చీటింగ్, దొంగతనాల కేసులలో దర్యాప్తు పూర్తిచేసి చట్ట పరమైన చర్యలు తీసు కోవా లని ఆదేశాలిచ్చారు. మహిళా వేధిం పులు, అధిక కట్నం కోసం వేధించి ఇంటి నుండి గెంటివేయబడిన కుటుంబ వివాదాలలో తక్షణం స్పందించి పరిష్కారం చూపాలన్నారు. స్పందన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి, త్వరితగతిన పరిష్కరించి భాధితులకు న్యాయం చేసేలా ఆదేశాలు జారీ చేశారు. స్పందనలో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం, భూ, ఆస్థి వివాదాలు, తల్లిదండ్రులను పిల్లల వేధింపులు, నమోదైన కేసులలో పురోగతి, నకిలీ పత్రాలు, కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేధింపులు, ప్రేమ పేరుతో మోసం, ఆన్ లైన్ సైబర్ మోసాలు, ఇతర వివాదాలు, సమస్యల ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) , ఎస్‌సి, ఎస్‌టి సెల్-2, డిఎస్‌పి, డిటిసి డిఎస్‌పి, ఎఆర్ డిఎస్‌పిలు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సోమవారం ఉదయం కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జేసీ కూర్మనాథ్, డిఆర్‌ఓ వెంకట నారాయణమ్మతో కలిసి జగనన్న కు చెబుదాం (స్పందన) కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి వినతి పత్రాలను కలెక్టర్ స్వీక రించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరి నారాయణన్ మాట్లా దుతూ జగనన్నకి చెబుదాం కార్యక్రమం లో ప్రజల నుండి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కింది స్థాయిలో అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరించాలన్నారు. ప్రజల నుండి విజ్ఞప్తులు వచ్చినపుడు సకాలంలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించా రు. జగనన్నకి చెబుదాం కార్యక్రమం లో వచ్చే ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అవసరమైతే వ్యక్తిగతంగా తనిఖీ చేసి సంతృప్తికరంగా పరిష్కార మార్గంచూ పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ విద్యాధరి, జడ్పీ సీఈవో చిరంజీవి,డిఆర్డిఏ, మెప్మా, ఐసిడిఎస్ పిడిలు కె. సాంబశివారెడ్డి, రవీంద్ర, సౌజన్య, డిఎంహెచ్వో పెంచలయ్య, డిపిఓ సుస్మిత, ఇరిగేషన్ ఎస్ ఈ కృష్ణమోహన్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, బీసీ సంక్షేమ అధికారి వెంకటయ్య, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నిర్మలాదేవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సచివాలయాలను సందర్శించిన ఆర్‌డీవో

విశాలాంధ్ర- జలదంకి: కావలి ఆర్డీఓ శీనానాయక్ సోమవారం జలదంకి గ్రామ సచివా లయా లను సందర్శించారు. జగనన్న సురక్ష పథకం సచివాల యాల పరిధిలో ఎంత మేర సర్వే నిర్వహిం చారని అధికారులను అడి గారు. ఎన్ని అర్జీలు వచ్చా యి? ఎన్ని సర్టిఫికెట్లు మంజూ రు చేశారు? వంటి విషయాలను పరిశీలించారు. వాలంటీర్లు అంత సరిగా పనిచేస్తున్నారా? అందరూ అందుబాటులో ఉన్నారా? లేరా.. అంటూ సెక్రటరీ నుంచి సమాచారం తెలుసుకున్నారు. నేడు జలదంకి లో జరిగే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎలాంటి లోటు పాట్లు లేకుండా నిర్వహించాలని ఆదేశించారు. జగనన్న సురక్ష కార్య క్రమానికి వచ్చిన ఎవరైనా కూడా సర్టిఫికెట్ కావాలని అడిగితే అప్పటికప్పుడే మంజూరు చేసే దానికి సిద్ధంగా ఉండాలని అధికారు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సిహెచ్ పద్మావతి, పంచాయతీ సెక్రటరీ బుజ్జమ్మ, వీఆర్వో పద్మావతి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అత్యంత వైభవంగా శ్రీమహావిష్ణువు కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర-రాపూరు: మహా విష్ణువు, అయ్యప్ప దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిం చారు. రాపూరు మేజర్ పంచా యతీలోని మద్దుల మడుగు సమీపంలోని మహా విష్ణువు, అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన మహత్తర కార్యక్రమం నిర్వహించేందుకు దాతృత్వంతో సహకరించిన దాతలకు, తమకు అన్ని విధాలా సహకరించి ప్రోత్సహించి ప్రతి ఒక్కరిని ఈ కార్యక్రమంలో భాగస్తులను చేసేం దుకు తమతో పట్టణంలో గడప గడపకు తిరిగి స్వామి వారి కార్యక్రమాల పాంప్లెట్‌ను వారికి ఇచ్చి తోచిన విరాళాల సేకరణలో సేవలందించిన వారికి అడిగిన వెంటనే ఈ మహత్తర కార్యక్రమం లో జరిగిన అభిషేకాలకు పలువురు ఉభయదాతలుగా వ్యవహ రించారు. ఈ కార్యక్రమలన్నిటి లో కమిటీ సభ్యులతో తమకు సహాయ సహకారాలు అందించిన ప్రతిఒక్కరికి అలయ కమిటీ తరుపున మహా విష్ణువు, అయ్యప్ప ఆలయ ప్రధాన కార్యదర్శి పాలవల్లి గోపీచంద్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేకంగా ఆ లయ ప్రధాన అర్చకులు వేదపండితుడు హర్షవర్ధన్ శర్మ అన్ని కార్యక్ర మాలలో సహచరులతో వేదమంత్రాల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు.

ఘనంగా గంగమ్మ తిరునాళ్లు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని సిద్దవరం పంచాయతీ పరిధిలోని కోటూరు పాడు లో శనివారం, ఆదివారం గంగమ్మ తిరునాళ్లు అత్యంత వైభవంగా జరిగాయి. తిరునాళ్లు సందర్భంగా రాపూరు మండల వైసిపి మండల జేసిఎస్ ఇన్‌చార్జ్ దందోలు లక్ష్మీ నారాయణ రెడ్డి, మాజీ మండల వైసీపీ కన్వీనర్ కలపాటి మధుసూదన్ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు మూరంరెడ్డి రామిరెడ్డి, వైసీపీ నాయకులు కలపాటి హరినాథ్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ గుమ్మా బాలకృష్ణయ్య, గృహ సారధులు, నాయకులు గుమ్మా అశోక్, మద్దూరు వేణు, గ్రామ సభ్యులు మట్టెం యనాదయ్య, మతకాల నారాయణ, మింతల కోటయ్య, గుమ్మా చిరంజీవి, రాపూరు మండల వైస్సార్సీపీ సోషల్ మీడియా కో-కన్వీనర్ గుమ్మా వెంకటేశ్వర్లు అమ్మవారి పూజా కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి ప్రసాదం స్వీకరించారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర- ఉదయగిరి: మండల పరిధిలోని బిజ్జంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు పాఠశాలలో సోమవారం ఘనంగా సన్మానించారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు కె చంద్రశేఖర్ రెడ్డి, జి వెంకటేశ్వర్లు, సిహెచ్ వెంకట కృష్ణారెడ్డి, టి సృజన , పి వాణి, కే శ్రీనివాసులు, కే మస్తానయ్య, పిఎండి రఫీ బదిలీపై వెళ్లడంతో బండగాని పల్లి సర్పంచ్ లక్కు రమణమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి వెంకటేశ్వర్లు, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎం సుందర్ రామిరెడ్డి వీరిని ఘనంగా సన్మానించారు. పాఠశాలలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు సర్పంచ్ బహుమతులు అందిం చారు. పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యా యులు ప్రతి తరగతికి ఒక కూల్ వాటర్ క్యాన్, ప్లాస్టిక్ స్టూల్ అందజేశారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారికి పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది , విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో కాకర్ల ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- వరికుంటపాడు: మండల కేంద్రంలో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి సందర్భంగా కాకర్ల చారిట బుల్ ట్రస్ట్ అధినేత ఉదయ గిరి నియోజకవర్గం టిడిపి యువ నాయకులు కాకర్ల సురేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షిరిడి సాయినాధుని చల్లని దీవెనలతో ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం స్వామివారి సేవలకు 20వేల రూపాయలు దేవస్థాన కమిటీ సభ్యుల ద్వార విరాళంగా అందించారు. ఈ సందర్భంగా పలువురు మండల టిడిపి నాయ కులు పలువురు ఆయన అభిమానులు ఆయనతో ముచ్చ టించా రు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుంకర వెంకటాద్రి, మాజీ ఎంపీపీ ధనికాలబ్రహ్మయ్య, ఆంధ్ర శివ రామిరెడ్డి, పొడ మాధవ, లింగం మాలకొండయ్య పాల్గొన్నారు.

మేకపాటి రాజగోపాల్ రెడ్డిని కలిసిన మాజీ ఏఎంసీ చైర్మన్

విశాలాంధ్ర- వరికుంటపాడు: ఉదయగిరి వైసీపీ ఇన్‌చార్జిగా నియమితులైన మేకపాటి రాజ గోపాల్ రెడ్డి ని మర్యాద పూర్వ కంగా బ్రాహ్మణపల్లి లో కలిసి ఆయనకు ఉదయగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ ఆలీ అహ్మద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో వైసిపి జెండా ఎగుర వేయడం ఖాయమని రాజగోపాల్ రెడ్డి భారీ ఆధిక్యంతో గెలవడం తథ్యం అన్నారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ శ్రేణులు అందరూ ఏకతాటిగా నడిచి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో కార్యకర్తలు , నాయకులు విభేదాలు వీడి పార్టీ గెలుపునకు సహకరించాలని ఆయన సూచించారు.

సాయినాధుని ఆశీస్సులు అందరికీ అందాలి: మంత్రి

విశాలాంధ్ర -ముత్తుకూరు: సాయినాధుని ఆశీస్సులు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి అందాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గురు పౌర్ణమి సందర్భం గా మండలంలోని తాళ్లపూడి సాయిబాబా ఆలయ జీర్నోద్దరణ కార్యక్రమం , కుంభా భిషేకం కార్యక్రమాలు సోమవారం నిర్వ హించారు. ఆలయ నిర్మాణం మెట్ట చంద్ర శేఖర్ రెడ్డి అప్పట్లో నిర్మించారని అనంతరం ఆయన కుమారుడు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి అలయ జీర్ణోదరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆలయాన్ని పూర్తి హంగులతో నిర్మించిన విష్ణువర్ధన్ రెడ్డిని ఆయన అభినందించారు. సాయినాధుని ఆశీస్సు లు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి అందాలని, ఆయన కోరారు. రైతులు సకాలంలో పంటలు వేసుకుని సుభిక్షంగా రాష్ట్రం ఉండేలా దేవుని ఆశీస్సులు వారికి కలగాలని ఆయన కోరారు.

ఆలయంలో వివాహాలు చేసుకునేందుకు కూడా తగిన ఏర్పాటు చేసిన విష్ణువర్ధన్ రెడ్డిని ఆయన ఆలయానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, పోలిరెడ్డి చిన్నపరెడ్డి, ఈదురు శ్రీనివాస్ రెడ్డి, కోదండ రామిరెడ్డి, పాములు సీనయ్య, దయా కర్ రెడ్డి, నెల్లూరు శివప్రసాద్, రాగాల వెంకటేశ్వర్లు, మస్తాన్, సుబ్రహ్మణ్యం, వేణు మాకా వెంకట శేషాద్రి రెడ్డి, జడ్పిటిసి వెంకట సుబ్బయ్య, ఎంపీపీ గండవరపు సుగుణ పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమంలో మంత్రి భోజనం చేశారు.

మూడేళ్ల డిగ్రీ విద్యా విధానం కొనసాగించాలి: ఏఐఎస్‌ఎఫ్

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: మూడేళ్ల డిగ్రీ విధానం కొనసాగించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో విక్రమ సింహ పురి యూనివర్సిటీ రిజిస్ట్రార్ కి సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భం గా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ మాటాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి మూడేళ్ల డిగ్రీ విద్యా విధానానికి బదులు నాలుగేళ్ల డిగ్రీ విద్యా విధానాన్ని అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడాన్ని ఖండి స్తున్నా మన్నారు. మేజర్ సబ్జెక్ట్ మైనర్ సబ్జెక్ట్ చేస్తు న్నామని చెప్పడాన్ని చూస్తే మూడేళ్ల మేజర్ సబ్జెక్టులు చదివిన విద్యార్థులకు ఉద్యో గాలు లేక ఇబ్బంది పడు తున్నారని మేజర్ సబ్జెక్టు ఒకటి చదవ

డం వల్ల ఎవరికి ఉపయోగ కరమని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రైవేట్ కళాశాలలో 159 మేజర్ సబ్జెక్టు లను ప్రవేశపెడుతూ ప్రభుత్వ కళా శాలలో మాత్రం 82 మేజర్ సబ్జెక్టులు ప్రవేశ పెట్టడం చూస్తే రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు పెంచి పోషిస్తున్నాయే తప్ప ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేయడానికి కంకణం కట్టుకుందన్నారు. డిగ్రీ పై విద్యార్థులకు, తల్లిదండ్రులకు, లెక్చరర్స్ కి, అధ్యా పకులకు ఎటువంటి అవగాహన కల్పించకుండా ఎవరి కోసం డిగ్రీ విద్యా విధానంలో ఈ మార్పులు చేస్తు న్నా రన్నారని ప్రశ్నించారు. తక్షణమే నాలు గేళ్ల డిగ్రీ విద్యా విధానాన్ని విరమిం చు కుని పాత పద్ధతిలోనే మూడేళ్ల డిగ్రీ విద్యా విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయకుండా వాటి అభివృద్ధికి గ్రాండ్స్ నిధులు, విధులు ఇవ్వకుండా జగన్మోహన్ రెడ్డి ఏ విధంగా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తారో సమాధానం చెప్పాలని నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు శివంవర్మ, యూనివర్సిటీ కమిటీ కార్యదర్శి మహేష్, వేణు,నజీర్ భాష, పెంచలప్రసాద్, మౌళి పాల్గొన్నారు.

కండలేరు జలాశయంలో చేపల వేట నిషేధం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని కండలేరు జలాశయం(రిజర్వాయర్) లో జులై 1 వతేది నుండి ఆగస్టు 31వ తేది వరకు మత్స్య కా రులు కారులు ఎవరూ చేపలు పట్ట కూడదని చేపల వేట నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ అ య్యా యని మత్స్యశాఖ సహాయ పరిశీలకులు తెలిపా రు. కండలేరు జలాశయాలలో జులై 1వతేది నుండి ఆగస్టు 31వ తేది వరకు చేపల సహజ సంతానోత్పత్తి ప్రక్రియ ద్వారా మత్స్య సంపద అభివృద్ధి జరుగు తుం దని, కండలేరు జలాశయంలో చేపల వేట నిషేధిం చారని, కొందరు మత్స్యకారులు నిషేధిత సమయంలో చేపల వేట సాగిస్తున్నారని, అలాంటి మత్స్య కారులు పట్టిన చేపలు, బోట్లు సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు వారు హెచ్చరించారు. రాపూరు మండల స్టేషన్ హౌస్ అధికారి జలాశయం లో జులై 1 వ తేది నుండి ఆగస్టు 31వ తేదీ వరకు మత్స్య కారులు ఎవ్వరు చేపల వేట చేయ కుండా తగు చర్యలు చేపట్టాలని ఆయన ప్రక ట నలో తెలిపారు.

పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

వామపక్షాల నిరసన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక సప్త కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలపై మరో పెనుబారం విద్యుత్ రూపంలో వచ్చిందని ఇప్పటికే ప్రజలకు తెలియకుండా మూడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచారని ట్రూ అఫ్ చార్జీలు, సర్ చార్జీలు పేరుతో పేద ప్రజలపై పెనుబారాలు మోపుతున్నారని గత ప్రభు త్వాలు విద్యుత్ ఛార్జీలు పెంపును సవాల్గా తీసుకొని ప్రభుత్వం కూల్చిన రోజులు ఉన్నాయని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సిపిఎం పట్టనాయకులు గౌస్ మాట్లా దుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక ప్రభుత్వ రంగాలను ప్రైవేటుపరం చేస్తూ పేద ప్రజలపై పెనుబారాలు మోపుతూ పేద ప్రజలు కనీసం జీవించటానికి కూడా వీలులేని పరి

స్థితులు రాష్ట్రంలో నెలకొని ఉన్నాయని ఒకపక్క అధిక ధరలు మరోపక్క అధిక విద్యుత్ ధరల వలన ప్రజలు సతమత అవుతు న్నారని ఆయన అన్నారు. అదే విధంగా రైతు నాయకులు కే మాధవ రావు బొల్లినేని నాగేశ్వరావు మాట్లా దుతూ రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందిస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం ద్వారా రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణలో మాదిరిగా ఆంధ్రాలో కూడా రైతుదారులకు సాగు సహాయం రూ.10,000 ఎకరానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాలకొండయ్య, ఏఐటీయూసి నియోజకవర్గ కార్యదర్శి ఆనంద్ మోహన్, దుర్గాప్రసాద్, మాధవరావు, కొండయ్య, కోటేశ్వరరావు, బాల బ్రహ్మాచారి, సీపీఎం నాయ కులు మున్వర్ సుల్తానా, రామ్మూర్తి, వెంకట్రావు రైతు నాయకులు సుధాకర్ పాల్గొన్నారు.

మనుబోలులో జేఎస్ రెడ్డి సతీమణి వర్ధంతి

విశాలాంధ్ర-మనుబోలు: మండల కేంద్రమైన మనుబోలు పామాయిల్ ఫ్యాక్టరీ ఎదురుగా వినాయకుడి విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే జెకే రెడ్డి సోదరుడు పారిశ్రామికవేత్త జేఎస్ రెడ్డి సతీమణి జె ఎస్ సౌదామిని 15 వర్ధంతి వేడుకలు జక్క ఫ్యామిలీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెఎస్ రెడ్డి మాట్లాడుతూ 2009లో తమ సతీమణి సౌధామిని మృతి చెందారని, అప్పటినుండి ఆమె చనిపోయిన రోజు తమ నివాసంలో వర్ధంతి వేడుకలు జరుపుకుంటూ ప్రతి గురు పౌర్ణమి నాడు మనుబోల్లోని ఆమె విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని అన్నారు. ఆమె తమకు దూరమై 15 ఏళ్లు గడిచిన తమ కళ్ళల్లో ఇంకా తిరుగుతూనే ఉందని అన్నారు. కుమారుడు భక్తవత్సల రెడ్డి మాట్లాడుతూ తమ తల్లికి నెల్లూరు అన్నా, నెల్లూరు ప్రజల అన్న ఎంతో ఇష్టమని అన్నారు. కనుక ఆమె వర్ధంతి వేడుకలు ప్రతి సంవత్సరం మనుబోలు లో గురు పౌర్ణమి రోజు జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. కుమార్తె రాధిక మాట్లాడుతూ తమ తల్లి సౌదామినికి తాము బిడ్డలుగా పుట్టడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తాం అన్నారు. అంతకుముందు వినాయకుడు విగ్రహానికి దివంగత సౌదామిని విగ్రహానికి పూలమాలలు వేసి ఆలయ అర్చకులు తో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. అనంతరం కార్యక్రమానికి నెల్లూరుతో పాటు పలు ప్రాంతాల నుండి విచ్చేసిన బంధు మిత్రులకు అతిథ్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాత్సల్య చంటి, సామంతు ,గోపాల్ రెడ్డి, మనుబోలు మండల మాజీ ఎంపీపీ పట్టాభిరామిరెడ్డి, దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

కడనూతలలో ఫ్యామిలీ ఫిజీషియన్ తనిఖీ

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం కోవూరు పల్లి ప్రాథమికఆరోగ్యకేంద్రంపరిధిలోని కడనూతల గ్రామ సచివాలయంలో సోమవారం నిర్వహించిన ఫ్యామిలీ ఫిజీషియన్‌ను జిల్లా ఎఫ్.పి.సి కోఆర్డినేటర్ డాక్టర్ దయాకర్ కావలి డివిజన్ డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ బ్రిజితతో కలిసి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సీడీ, సిడి వ్యాధిగ్రస్తులు, గర్భవతులు బాలింతలు, కిషోర బాలికలకు పరీక్షలు నిర్వహించి తగుసూచనలు చేశారు. మంచంపై ఉన్నరోగులకు ఇంటివద్దనే వైద్యం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోవూ రు పల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి, సీమతబసం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - నెల్లూరు: తిరుమల శ్రీవారిని తూర్పు రాయల సీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి దర్శించు కున్నారు. సందర్భంగా వేద పండితులు చంద్ర శేఖ ర్ రెడ్డికి స్వామి వారి ఆశీస్సులు, తీర్ధ ప్రసాదాలను అందజేసారు.

మద్యం మత్తులో దాడి చేశారని ఫిర్యాదు

విశాలాంధ్ర- ఉదయ గిరి: మండ ల పరిధి లోని సంజీవ్ రాజు పల్లి గ్రామానికి చెంది న సంజీవ్ రాజు పై అదే గ్రామానికి చెంది న రామాంజనేయు లు మద్యం మత్తులో దాడి చేశారని స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం ఫిర్యాదు చేశారు. బాధితుడి కథనం మేరకు ఆదివారం రాత్రి గ్రామంలో పెద్దలతో కలిసి మాట్లాడుతున్నారని సంజీవరాజు తెలిపారు. అప్పు టికి పూటుగా మద్యం సేవించి ఉన్న రామాంజనేయులు పరుష పదాలతో దూషించి దాడి చేశాడని తెలిపారు. తనపై జరుగుతున్న దాడిని అడ్డుకోక పోయినా తన కుటుంబ సభ్యులతో పాటు ఎస్ అంజమ్మ తో పాటు మరో ముగ్గురుపై విచక్షణా రహితంగా దాడి చేశారని తెలిపారు. గ్రామ ప్రజలు చూస్తూ ఉండిపోయారు తప్ప అతని ఆగడాలను ఎదిరించలేక పోయారని వాపోయారు. 108 వాహనాన్ని ఆశ్రయించి స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందేందుకు చేరామన్నారు. అకార ణంగా తనపై దాడి చేసిన రామాంజనులపై చట్ట పర మైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నానని తెలి పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి తనకు న్యాయం చేయా లని కోరుతున్నామన్నారు.

మహిళల వంక కన్నెత్తి చూడాలంటే భయపడేలా చేస్తాం

- నా తల్లికి జరిగిన అవమానం మరో చెల్లికి జరగనీయను!
- నిర్భయ చట్టం కఠినంగా అమలు చేసి రక్షణ కల్పిస్తాం
- తల్లీ, చెల్లికి న్యాయం చేయలేని వాడు మహిళలకేం చేస్తాడు?
- అధికారంలోకి వచ్చిన తొలిఏడాదే మహిళలకు మహాశక్తి
- 'మహాశక్తితో లోకేష్' ముఖాముఖిలో యువనేత లోకేష్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మహిళల వంక కన్నెత్తి చూడాలంటే భయపడేలా చేస్తామని, అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే మహిళలను మహాశక్తిగా తీర్చిదిద్దుతామని యువనేత నారా లోకేష్ అన్నారు. నెల్లూరు అనిల్ గార్డెన్స్ లో "మహాశక్తితో లోకేష్" పేరుతో యువనేత లోకేష్ ముఖాముఖి సమావేశమై మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు మినహా ఎప్పుడూ ఇంటి నుంచి బయటకు రాని నా తల్లిని శాసనసభ సాక్షిగా అవ మా నించారని, ఎపి చరిత్రలో తొలిసారి రాజకీ యాలు ఇంతలా దిగజారి పోయాయని, నెలరోజుల పాటు అమ్మ మానసిక క్షోభ అనుభవించిందని, ఇప్పటికీ వైసిపి నాయకులు అవమానిస్తూనే ఉన్నారని అధికారంలోకి వచ్చాక నా తల్లికి జరిగిన అవమానం మరో చెల్లికి జరగ నీయనని, మహిళలను అవమానించే వారిపట్ల కఠినంగా వ్యవహరి స్తామన్నారు. నిర్భయ చట్టాన్ని అమలు చేయడం ద్వారా పటిష్టమైన రక్షణ కల్పిస్తామని, సొంత తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని వ్యక్తి మహిళలకేం న్యాయం చేస్తాడు?' అని ప్రశ్నించారు. 145రోజుల సుదీర్ఘ పాద యాత్రలో మహిళల కష్టాలు తెలుసుకున్నాకే మహాశక్తి కార్యక్రమాన్ని మహానాడు సాక్షిగా చంద్ర బాబు ప్రకటించారని, అధికారంలోకి వచ్చిన తొలిఏడాదిలోనే ఈ కార్యక్ర మాన్ని అమలు చేస్తామన్నారు. అప్పులు చేయడం ద్వారా కాకుండా అభివృద్ధి ద్వారానే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలనేది టిడిపి సిద్ధాంతం అన్నారు. పేదరికం లేని రాష్ట్రంగా ఎపిని తీర్చిదిద్దడమే టిడిపి లక్ష్యం అన్నారు. మహిళలను గౌరవించాలన్న ఆలోచన మనసులో రావాలని, ఇందుకోసం కెజి నుంచి పిజి వరకు మహిళలను గౌరవించాలనే ప్రత్యేక పాఠ్యాం శాలు తెచ్చి, సామాజిక చైతన్యం తెచ్చే బాధ్యత తీసు కుంటా మన్నారు. చట్టసభల్లోకి విద్యా వంతు లను ఎన్ను కోవడం ద్వారా చాలావరకు సమస్యలు పరిష్కారం అవుతాయని అందుకే టిడిపి విద్యావంతులు, ఇంజ నీర్లు, డాక్టర్లు, పారిశ్రామిక వేత్తలకు అవ కాశం కల్పించిం దన్నారు. అధికారంలోకి వచ్చాక మద్యాన్ని నియంత్రించి, సామాజిక చైతన్యం కల్పిస్తామన్నారు. అంగన్‌వాడీలకు జీతాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పిస్తామన్నారు. పాత ఫీజు రీయింబర్స్ మెంట్ విధానాన్ని పునరుద్ధరించి పీజీ విద్యార్థులకు వర్తింపజేస్తామన్నారు. రాష్ట్రంలో వివిధ కళాశాలల్లో ఫీజు బకాయిల కారణంగా నిలిచిపోయిన సర్టిఫికెట్లను వన్ టైమ్ సెటిల్ మెంట్ ద్వారా విద్యార్థులకు అందజేస్తామన్నారు. అభివృద్ధి, సంక్షేమా లను జోడెడ్ల బండిలా కొనసాగించి, ప్రపంచంలోనే రాష్ట్రాన్ని నెం.1 గా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నూరి ఫర్వీన్ అడిగిన 'మీకు ఆడపడుచులు లేరు. మీరు అధికారంలోకి వచ్చాక రాష్ట్ర మహిళలకు ఏవిధంగా అండగా నిలుస్తారు?' అడిగిన ప్రశ్నకు తాను చిన్నప్పటి నుండి చెల్లి కావాలని అమ్మని

అడిగేవాడినని, బ్రాహ్మణి గర్భవతిగా ఉన్నప్పుడు ఆడ పిల్ల పుట్టాలని కోరుకున్నా నన్నారు. తన తల్లి భువనేశ్వరి తనను చిన్నతనంలో క్రమశిక్షణతో పెంచిందని, ఇప్పటికీ తప్పు చేస్తే అమ్మ ఊరుకోదని, సమాజంలో తల్లులు తమ పిల్లలను క్రమ శిక్షణతో పెంచాలని తాను కోరుకుంటాను. అంగన్‌వాడీకి పిల్లలను పంపు తున్న నాటి నుండి తల్లులు బిడ్డలకు క్రమశిక్షణ, మహిళలను గౌరవిం చాలనే బుద్ధిని నేర్పాలని, అంగన్ వాడీకి పంపే దగ్గరనుంచి మహిళలను ఎలా గౌరవిం చాలో నేర్పించాలని, మహిళ లను గౌరవిం చాలన్నది మనసునుంచి రావా లన్నారు. మరి కొందరి అడిగిన పలు ప్రశ్నలకు లోకేష్ సమాధానాలు ఇచ్చారు.

గంగా కాటమరాజుకు ప్రత్యేక పొంగళ్లు

విశాలాంధ్ర -వరికుంటపాడు: మండలంలోని పెద్దిరెడ్డి పల్లి గ్రామంలోని అడవిలో సుమా రు 400 సంవత్సరాల క్రితం వెలసిన యాద వుల ఇష్టదైవం గంగా కాటమ రాజుకు ప్రత్యేక పూజలు, పాల పొంగళ్లు, తప్పెట్లతో బాణా సంచాలతో యాదవులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా యాదవుల కుల దైవంగా భావించి ప్రత్యేక పూజలు చేశామని తెలిపారు. పాడి పంటలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని వారు స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నివారిద్దాం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్లాస్టిక్ వాడకం మానవాళికి ముప్పు కలిగించే వాతావరణ కాలుష్యం కలిగిస్తోందని నవాబు పేట ఎస్ఐ కె. తిరుపతయ్య పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నెల్లూరు స్టోన్ హౌస్ పేట లోని ఆర్ఎస్ఆర్ నగర పాలక ఉన్నత పాఠశాలలో 'అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల వాడక నిషేధ దినం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్లాస్టిక్ కవర్లు మట్టిలో కలిసిపోవాలంటే 100 నుండి 150 సంవత్సరాలు పడు తుందని, అందుకే ప్లాస్టిక్ సంచుల వాడకం ఆపాలని కోరారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీ మోహన్ రాజు మాట్లాడుతూ ఆధునిక నాగరిక ప్రపంచంలో ప్లాస్టిక్ వాడకం అనేది మానవ జీవితంలో ఒక భాగంగా మారి పోయింది. రోజురోజుకీ ప్లాస్టిక్ వాడకం పెరిగిపోయి పర్యావరణానికి ఆటంకంగా మారిందన్నారు. చెట్లను పెంచాల్సింది పోయి పైగా ఉన్న చెట్లను నరికి వేయడం వల్ల వాతావరణంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో విశ్రాంత ఉపకార్మిక కమిషనర్ రాచపాలెం రఘు, స్కూలు అసిస్టెంట్ లక్ష్మీ నారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తహశీల్దారు శివకృష్ణయ్య బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలులో సోమవారం ఉదయం కొత్త తహశీల్దారు ఏ. శివకృష్ణయ్య జాయిన్ అయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న ఏ లక్ష్మీనారాయణను ప్రత్యేక అధికారిగా రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి శ్రీకాకాని గోవర్ధన్ రెడ్డి దగ్గర నియమించారు. ఆయన స్థానంలో చేజర్ల తహశీల్దార్ శివకృష్ణ అయిన ఇక్కడకు బదిలీ చేశారు. సోమవారం కార్యాలయానికి రాగానే డిప్యూటీ తహశీల్దార్ బాలకోటమ్మ ,సీనియర్ అసిస్టెంట్ అమీర్ భాష, ఆర్ ఐ శివ ప్రసాద్. సర్వేర్ శ్రీకాంత్. వీఆర్వోలు సిద్ధవరపు నాగార్జున రెడ్డి, బుజ్జయ్య వెంకయ్య. మురళి.అఖిల్. పరిచయం చేసుకున్నారు. వైసీపీ నాయకులు కొందరు తహశీల్దారును కలిసి పరిచయం చేసుకున్నారు. అదే సమయంలో కొందరు డీలర్లు కూడా వచ్చి తహశీల్దారు శివకృష్ణను కలిశారు. గత ఆరు నెలల వ్యవధిలో తహశీల్దారులు నాగరాజు, సుధీర్ లక్ష్మీనారాయ ణ బదిలీలు కావడం చక చకా జరిగి పోయాయి. కొత్త తహశీ ల్దారు శివకృష్ణయ్య మాట్లా దుతూ మండ లంలో భూ సమస్యల పరిష్కార స్థానని చెప్పారు. సాధారణ బదిలీల భాగంగా చేజర్ల మండలం నుండి మనుబోలు కు బదిలీ అయ్యా రన్నారు. మండ లంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉండి రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాల ప్రచారంపై ప్రత్యక శ్రద్ధ తీసుకొని తమ వంతు నిధులు నిర్వహిస్తామన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు గ్రీవెన్స్ లో అందజేయాలని కోరారు .ప్రతి ఒక్కరూ సజావుగానిధులు నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.

పిఏసిఎస్ నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర- రాపూరు: పిఏసిఎస్ నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని తహశీల్దారుకు వినతి పత్రం అందించారు. సోమవారం జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో పిఏసిఎస్ నిధుల దుర్వినియోగంపై తహశీల్దారుకు రిటైర్డ్ ఉద్యోగి అక్బర్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.60 లక్షలకు పైగా అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నాయన్నారు. మండల కేంద్రమైన రాపూరు పి.ఏ.సి.ఎస్.లో 2005-06 నుంచి 2019-22 సంవత్సరం వరకు జరిగిన అవినీతి, అక్రమాలు, నిధుల దుర్విని యోగంపై సంబం ధిత అధికారులు చర్యలు తీసు కోవ డంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తు న్నారని, ఈ అంశంపై తగిన విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పిఏసిఎస్‌లో 205-06 నుంచి 2019-22 వరకు జరిగిన అవినీతి, అక్రమాలు, నిధుల దుర్వినియోగంపై 2019లో జిల్లా నాబార్డు కార్యాలయంలో 14 అభియోగాలతో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు తగిన చర్యలు తీసుకోలేదని ఆయన పేర్కొన్నారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జిల్లా సహకార సంఘం ముఖ్య కార్యనిర్వాహ నిర్వహణాధికారి పై విచారణకు ఆదేశించినా ఇప్పటి విచారణ అధికారి అయిన ఎన్.వి.నాగేంద్ర కుమారి 2 అంశాలకే విచారణను పరిమితం చేసి నివేదికను సమర్పించారన్నారు. అయితే ఇందులో రాపూరు పిఏసిఎస్ లో జరిగిన అనేక అవినీతి, అక్రమాల ప్రస్తావన లేకపోవడం విచార కరమన్నారు. రాపూరు పిఏసిఎస్‌లో పలు రకాలుగా నిధుల దుర్విని యోగం చేస్తూ ప్రజాధనాన్ని స్వప్రయోజనాల కోసం వినియో గించుకోవడంపై తగిన సాక్ష్యా ధారాలతో ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు చర్యలు తీసుకో వడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిం చడంపై ఉన్నతా ధికారుల పాత్రను గుర్తించాల్సి ఉందన్నారు. రాపూరు పిఏసిఎస్‌లో జరిగిన అవినీతి, అక్రమాలు, నిధుల దుర్విని యోగంలో ప్రధానంగా, ఇతరుల పేరుతో అప్పులు మంజూరు చేసి నిధులు స్వాహా చేయడం, సెంటు భూమి లేని వారిపై అప్పులు మంజూరు చేయడం, అసైన్‌మెంట్ పట్టాదా రులకు, గత బకాయిలు చెల్లించని వారికి నిబంధనలకు విరుద్ధంగా అప్పులు మంజూరు చేయ డం, వ్యవసాయశాఖ రాయితీపై అందించే విత్తనాలు, ఎరువు లను దారి మళ్లిం చడం, సంఘంకు చెందిన ట్రాక్టరును స్వంత అవసరాలతో పాటు, ప్రైవేటుగా తిప్పుతూ సొమ్ము చేసుకోవడం, నకిలీ రసీదులతో సం ఘం నిధులను తమ స్వంత జేబు లోకి మళ్లించడం వంటి అనేక అక్రమాలు జరిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నామన్నారు. రూ.60 లక్షలకు పైగా అవినీతి, రాపూరు పిఏసిఎస్ లో 2005-06 నుంచి 2019-22వరకు సుమారు రూ. 60 లక్షలకు పైగా అవి నీతి, అక్రమాలు జరిగాయి. ఈ అంశంపై ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు తగిన చర్యలు తీసు కోక పోవడం శోచనీయం అన్నారు. జిల్లా సహకార సంఘం ముఖ్య కార్య నిర్వాహణ అధికారి పైవిచారణ కు ఆదేశించినా పూర్తి స్థాయిలో విచారణ జరపకుండా, కోర్టు స్టేలను సాకుగా చూపుతూ గత ఎనిమిది సంవత్సరాల తొమ్మిది నెలల నుంచి అధికారులు కాలం గడపడం తగదు, ఇప్పటికైనా ఉన్నతాది.కారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజాధనాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నానని తహ శీల్దారు కు వినతిపత్రం సమర్పించానని అక్బర్ తెలిపారు.